

# పి శివ శంకర్ గారి జీవిత చరిత్ర







-(సీరియల్ ఆరవ భాగం)
ఎల్బీ నగర్ ప్రజా స్వేచ్ఛ
క్రింది స్థాయి నుండి ఎదిగి నాయకులుగా అయ్యేవారు చాలా తక్కువ మంది ఉంటారు. కానీ ఒక బలహీన వర్గాల కుటుంబంలో అది కూడా ఒక పేద కుటుంబంలో పుట్టి దేశ రాజకీయాలను రెండు దశాబ్దాల పాటు శాసించే స్థాయికి ఎదగటం అంటే ! మామూలు విషయం కాదు. అది కూడా ఇందిరాగాంధీ లాంటి శక్తిశాలికి కుడి భుజం లాగా ఉండటం అంటే ! అంతా సులువు కాదు. ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీల ఇద్దరికి పక్కనే ఎప్పటికీ శివశంకర్ గారి ఇల్లు ఉండేది. అతను ఎప్పుడు మీడియాలో కనిపించేవారు కాదు. ఎక్కువ ఎక్కువగా వేదికలపై మాట్లాడేవారు కాదు. కానీ తన పని విధానమే తన బలం ఎంతో, స్థాయి ఏమిటో తెలియజేసేది. దానితోపాటు తాను బలహీన వర్గాల మనిషినని మరిచిపోకుండా బలహీనవర్గాల సంక్షేమం కోసం తీవ్రంగా పోరాడి ఎంతో మంది అగ్రకుల ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులకు వ్యతిరేకంగా నిలిచి బీసీలకు రిజర్వేషన్లు సాధించిన ఘనుడు పుంజాల శివశంకర్ గారు. 1998 సాధారణ ఎన్నికలలో, పి. శివశంకర్ గారు ఆంధ్రప్రదేశ్లోని తెనాలి నియోజకవర్గం నుండి ఎన్నికలలో పోటీ చేశారు. అతను తెలుగుదేశం పార్టీకి చెందిన సినీ నటి శారద పై గెలిచి లోక్సభకు ఎన్నికయ్యారు. శివ శంకర్ గారి కుటుంబం కూడా అతని వలె వారి వారి రంగాల్లో నిష్ణాతులై ఉండి కూడా ! నిగర్వంగా కాపుదనపు రీతిలో చాలా తక్కువ ప్రొఫైల్ మెయింటైన్ చేస్తూ ఉంటారు. శివశంకర్ గారు రాజకీయాల్లో ఉంటూ తన కుటుంబానికి విలువలే తప్ప పెద్దగా ఆస్తిని కూడబెట్టి ఇవ్వలేక పోయారు. శివశంకర్ గారి భార్య లక్ష్మీబాయి గారు 85 సంవత్సరాల వయస్సులో ఆమె డబల్ %఑.శ్రీ%% చేసినారు. శివ శంకర్ గారి చిన్న కుమారుడు కీర్తిశేషులు శ్రీ పి. సుధీర్ కుమార్ గారు మలక్ పేట్ నుండి 1989లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. మాస్ లీడర్ గా పేరు పొందిన సుధీర్ కుమార్ గారు రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ కి ఒక చార్మ్ ని తీసుకొచ్చింది. 1989 సాధారణ ఎన్నికలలో యువజన కాంగ్రెస్ తరఫున తన టీం గా 50 మందికి పార్టీ టికెట్లు ఇప్పించుకుంటే ! అందులో 38 మంది ఎమ్మెల్యేలుగా గెలిచినారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారికి హడలు పుట్టించిన సుధీర్ కుమార్ గారు అప్పటి రాష్ట్ర రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా పేరు గాంచినారు. సుధీర్ కుమార్ గారు దురదృష్టవశాత్తు అకాల మరణం చెందినారు. శివ శంకర్ గారి పెద్ద కుమారుడు డాక్టర్ పి వినయ్ కుమార్ గారు దేశంలో ఒక ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ సర్జన్ గా మరియు సామాజిక ఉద్యమ నాయకుడిగా వినయ్ కుమార్ గారు కొనసాగుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అధికారికమైన రిజర్వేషన్లు కల్పించాలని సుప్రీం కోర్టులో రిట్ వేసి గెలిచి తండ్రికి తగ్గ తనయుడి గా అతను




నిరూపించుకున్నారు.. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్స్ కల్పిస్తూ వేసిన రేట్ వినయ్ కుమార్ గారి పేరటనే ఉన్నది. ఈ కేసు గెలవడం వలన గత స్థానిక సంస్థల ఎన్నికలలో సింహభాగం నాయకులు బీసీ లే గెలిచినారు. 2019లో సుప్రీంకోర్టు తీర్పుని అనుసరించి స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్స్ 25% కి తగ్గిస్తూ ఆర్డినెన్స్ ద్వారా తీసుకున్న నిర్ణయంతో ఈసారి మళ్లీ బీసీల ప్రాతినిధ్యం తగ్గింది. పుంజాల వినయ్ కుమార్ గారు ప్రజారాజ్యం పార్టీలో చాలా చురుకుగా ఉండి పార్టీ పేరు ఎన్నికల గుర్తు రావటంలో కీలక పాత్ర పోషించినారు.. శివ శంకర్ గారి పెద్ద కోడలు పుంజాల అలేఖ్య గారు దేశంలోనే ప్రసిద్ధి గాంచిన కూచిపూడి నృత్యకారిణిగా ప్రస్తుతం ఆమె తెలుగు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ గా కొనసాగుతున్నారు. ఈమెకు రాష్ట్రపతి అవార్డు కూడా వచ్చినది. శివశంకర్ గారు సంగీత వెంకటరెడ్డి, కే.శే వంగవీటి మోహనరంగా, కన్నా లక్ష్మీనారాయణ, షబ్బీర్ అలీ, ముఖేష్ గౌడ్, సి. రామచంద్రయ్య, కే. కేశవరావు, జక్కంపూడి రామ్మోహన్రావు, ధర్మాన ప్రసాదరావు, మరియు అనేక మందికి రాజకీయ జీవితం ఇచ్చినారు. ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు మరియు 50 ఏళ్ల అగ్రవర్ణ పాలనపై ప్రజలు విసిగిపోయారని, ఇకనైనా బీసీలు రాజ్యాధికారం లోకి రావాలని 2002 చివరలో వరంగల్లో శ్రీమతి సోనియాగాంధీ గారిని పిలిపించి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ తరఫున బీసీల మహాసభని శివశంకర్ గారు నిర్వహించినారు. ఇది కనీ విని ఎరుగని రీతిలో సక్సెస్ అయినది అదే వేదికపై కూర్చున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి బీసీల సభ కాబట్టి కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వబడలేదు. ఆ చైతన్యాన్ని చూసి శివశంకర్ గారు వచ్చే ఎన్నికలలో రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి అభ్యర్థిగా పోటీపడే అవకాశం ఉందని గ్రహించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి పార్టీలో పట్టు కోసం 2003లో పాదయాత్ర మొదలు పెట్టినారు. రెడ్డి లాబీయింగ్ తో అధిష్ఠానం వద్ద పట్టు సంపాదించి రాష్ట్రంలో తనకు పోటీ ఉండకూడదని శివశంకర్ గారు వయసులో పెద్దవారని రాష్ట్రంలో అప్పటి టికెట్ల పంపిణీలో జరుగుతున్న అవకతవకలను ప్రశ్నిస్తున్న శివ శంకర్ గారిని అధిష్ఠానం దగ్గర తప్పుగా కథలు సృష్టించి చివరకు 2004లో పుంజాల శివశంకర్ గారికి టికెట్ కూడా రాకుండా వైయస్ రాజశేఖర్ రెడ్డి అడ్డుకున్నారు. ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ టికెట్లను అమ్ముకుంటుందని విమర్శిస్తూ తాను 30 ఏళ్ల కాపాడిన కాంగ్రెస్ పార్టీ నుండి శివశంకర్ గారు వైదొలగినారు.
శివశంకర్ గారు చేసిన ఆరోపణలపై అతని రాజీనామా విషయంగా కానీ అతను చేసిన ఆరోపణలకు పార్టీ నుండి ఎటువంటి స్పందన రాలేదు.



# శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం తుర్కయంజాల్ గత 40 సంవత్సరములుగా అతి వైభవంగా కుమ్మరి కులస్తుల తొలి బోనం సమర్పించుచున్నారు







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి



ఎల్బీ నగర్ ప్రజా స్వేచ్ఛ

ఇందులో భాగంగా శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం తుర్కయంజాల్ ట్రస్ట్ పౌండర్స్ ప్రెసిడెంట్ కామిశెట్టి శ్రీనివాస్ వెంకటేష్ సుధీర్ కుమార్ మల్లేష్ సంతోష్ కుమార్ అశోక్ శ్రీశైలం సాంబయ్య రవీందర్ రవిదాస్ యాదగిరి ఆనంద్ కమిటీ సభ్యులు రవిరాజు వీరి కుటుంబ సభ్యుల తో పాటు పిల్లలు పెద్దలు కాలనీవాసులు ఇందులో భాగంగా అందరూ వచ్చి అమ్మవారికి బోనం నైవేద్యాలు సమర్పించారు అమ్మవారిఆశీస్సులు ప్రజలకు సుఖశాంతులు తో కుమ్మరుల కుటుంబాలు మరియు గ్రామ ప్రజలు రాష్ట్రం దేశం సుభిక్షంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పిల్ల పాపలతో పాడి పంటలతో దేశం సస్యశ్యామలంగా ఉండాలని కోరుతూ తొలి బోనం సమర్పించారు ఇందులో ముఖ్య అతిథులు రిటైర్డ్ జస్టిస్ స్పెషల్ జుడీసీఎల్ మెజిస్ట్రేట్ తరిగొప్పుల మహేందర్ గారి ఆధ్వర్యంలో కోసికే ఐలయ్య 22వ వార్డు కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్ పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోరెడ్డి నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ మన్నెగూడ మర్రి మహేందర్ రెడ్డి ప్రజెంట్ కౌన్సిలర్ 8వ వార్డు మరియు ఏరియాలో కౌన్సిలర్లు కళ్యాణ్ సునీల్ కౌన్సిలర్ శివకుమార్ మంగమ్మ కొత్త కురుమ కౌన్సిలర్ విజయ ఆనంద్ రెడ్డి కౌన్సిలర్ పాల్గొన్నారు

## పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖ న్యాయవాధి గడ్డం కిరణ్ గారు నియమితులు



ఎల్బీ నగర్ ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖ GP గా న్యాయవాధి గడ్డం కిరణ్ గారు నియమితులు అయిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపిన రంగా రెడ్డి జిల్ల కోర్టు న్యాయవాదులు రంగా ప్రవీణ్ కుమార్, పూర్ణచంద్రారెడ్డి మరియు పైల్ల అరవిందా రెడ్డి గార్లు.

## నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధీర్ కృష్ణ గారికి హైకోర్టు న్యాయవాది శుభాకాంక్షలు తెలిపినారు



ఎల్బీ నగర్ ప్రజా స్వేచ్ఛ

నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధీర్ కృష్ణ గారికి తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు తరిగొప్పుల మహేందర్ రిటైర్డ్ జడ్జ్ మరియు తరిగొప్పుల అమరేందర్ తెలంగాణ హైకోర్టు న్యాయవాది శుభాకాంక్షలు తెలిపినారు

